నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
బుధవారం,18 సెప్టెంబర్ 2024

పాలకొల్లులో డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలి

ఆరోగ్యశాఖ మంత్రిని కోరిన మంత్రి రామానాయుడు...

అమరావతి/పాలకొల్లు,మేజర్ న్యూస్: సచివాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను మంత్రి నిమ్మల రామానాయుడు కలిశారు. ఈ సందర్భంగా పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ఆయనను మంత్రి రామానాయుడు కోరారు.

గత టిడిపి ప్రభుత్వంలో 50 పడకల ఆసుపత్రిని వందల పడకల స్థాయికి పెంచి నూతన భవన నిర్మాణానికి రూ 12.60 కోట్లు మంజూరు జరిగిందని, ఆ పనులు వైసీపీ ప్రభుత్వంలో సవ్యంగా జరగక ఇష్టానుసారంగా చేశారని మళ్లీ ఈ పనులను రోగులు ప్రజలకు ఉపయోగపడేలా చేయిస్తున్నట్లు వివరించారు. ఈ భవనానికి రెండు అంతస్తు నిర్మాణ పనులకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని మంత్రి రామానాయుడు కోరారు. ఆసుపత్రి పేరును స్థల దాత ఇమ్మిడి సత్యనారాయణ ప్రభుత్వ ఆసుపత్రిగా పేరు మార్చేలా త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని వైద్యశాఖ మంత్రిని మంత్రి రామానాయుడు కోరారు.

స్వభావ,సంస్కార స్వచ్ఛతలో
భాగస్వాములు కావాలి

మానవహారంలో జిల్లా కలెక్టర్,శాసన సభ్యులు,నగర మేయర్ వెల్లడి

ఏలూరు,మేజర్న్యూస్: ఏలూరు జిల్లా అంతట పరిశుభ్రతకు సంబంధించిన కార్యక్రమాల్లో సమీష్టి కార్యాచరణ, పౌరుల్లోభాగస్వామ్య స్ఫూర్తిని పునరుద్ధరించడమే ధ్యేయంగా జిల్లా వాసులు ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. మంగళవారం స్థానిక పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం సెంటరు వద్ద నేటి నుండి అక్టోబరు 2వ తేదీ వరకు జిల్లాలో నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవా పక్షోత్సవాలు సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), ఏలూరు నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్, నగరపాలక సంస్థ కమీషనరు ఎ.భానుప్రతాప్, కార్పోరేటర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది కలిసి మానవహారం నిర్వహించారు. అనంతరం పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా జిల్లాకలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ప్రతిఒక్కరూ స్వభావస్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల్లో బాగస్వాములు కావాలని తెలిపారు.కార్యక్రమంలో ఏలూరు శాసన భ్రత, పర్యావరణాన్ని కాపాడేందుకు పలు కార్యక్రమాలతోపాటు పారిశుధ్య సంక్షేమ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ ఏలూరు నగరపాలక సంస్థ 50 డివిజన్లలోను నేటి నుండి అక్టోబరు 2 వరకు 15 రోజుల పాటు స్వచ్ఛ భారత్ దివాస్‌గా పాటిస్తున్నామన్నారు.జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), మేయర్ షేక్ నూర్జాహాన్ పారిశుధ్య కార్మికులను కలిసి వారు చేస్తున్న పారిశుధ్య పనుల గురించిఅడిగివారికిఅభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పి సిఇఓ కె.సుబ్బారావు, డిఆర్డిఏ పిడి ఆర్.విజయ రాజు, పశుసంవర్ధక శాఖ జెడి జి.నెహ్రూబాబు, మైనారిటీస్ సంక్షేమం ఎడి ఎన్.ఎస్. కృపావరం, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఇ సత్యనారాయణ, కార్పోరేటర్లు, మున్సిపల్ హెల్త్ ఆఫీసరు మాలతి, ప్రజా ప్రతినిధులు, ఆశావర్కర్లు,వివిధ శాఖల సిబ్బంది,మున్సిపల్ కార్పోరేషన్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బుడమేరు,కొల్లేరు,ఉప్పుటేరుల్లో
ఆక్రమణలు తొలగించాలి

ఫిష్ మాఫియా చేతులో కొల్లేరు..ముంపు ప్రాంతాలను రక్షించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే
సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ డిమాండ్

ఏలూరు, సూర్యబ్యూరో :ఏలూరు జిల్లా లోని కైకలూరు, మండవల్లి మండలాల్లో విస్తరించి ఉన్న కొల్లేరు సరస్సు పూర్తిగా ఫిష్ మాఫియా ఆధ్వర్యంలో కొల్లేరు చిక్కుకున్నదని సిపిఐ అగ్ర నేతలు కె.నారాయణ కె.రామకృష్ణ పేర్కొన్నారు. అభయారణ్యం ఆక్రమణల కోరల్లో చిక్కుకుందని, దీనివల్ల ఎగువ ప్రాంతాల్లోని పట్టణాలు ముంపు బారిన పడి ప్రజలు ఇబ్బందులు పడ్డారని బుడమేరు, కొల్లేరు, ఉప్పుటేరుల్లో ఉన్న ఆక్రమణలు ప్రక్షాళన చెయ్యవసిన బాధ్యత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలదే అని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె. రామకృష్ణ అన్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలు వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్లు, డ్రైన్లను మంగళవారం కొల్లేరు నుండి బుడమేరు పర్యటనలో భాగంగా పెద ఎడ్లగాడి, చినఎడ్లగాడి నుంచి బుడమేరు వరకు సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో కొల్లేరును పరిశీలించారు.

ఈ సందర్భంగా సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ మాట్లాడుతూ అక్రమ ఆక్రమణలతోనేకొల్లేరు గ్రామాలు ముంపునకు గురవుతున్నాయన్నారు. 1999లో కొల్లేరు సరస్సుగా 5వ కాంటూరు వరకు 77,138 ఎకరాలను అభయారణ్యంగా గుర్తించి ప్రభుత్వం ప్రకటించిందన్నారు.కొల్లేరు ఆపరేషన్ పేరుతో 2006లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి కొల్లేరు అభయారణ్యంలో అడ్డగోలుగా తవ్వకాలు చేపట్టిన చేపల చెరువులు 25 వేల ఎకరాల విస్తీర్ణంలో అక్రమిత చేపల చెరువులను ఆపరేషన్ పేరుతో ధ్వంసం చేసిందని, అప్పుడు సిపిఐ కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు తెలిపిందన్నారు. మళ్లీ కొల్లేరు సరస్సు ఆక్రమణకు గురైందని కొల్లేరు సరస్సులో పై నుంచి బుడమేరు, రామిలేరు తమ్మిలేరు, చంద్రయ్య డ్రెయిన్, ఎర్రకాల్వ వంటి 67 డ్రెయిన్లు, కాల్వల ద్వారా వరదల సమయంలో కొల్లేరుకు 1లక్ష క్యూసెక్కుల నీరు చేరుతుందని, ఈ నీరంతా మండవల్లి మండలం పెద ఎడ్లగాడి వంతెన నుండి కొల్లేరులోకి ప్రవహించి ఉప్పుటేరుగుండాసముద్రగర్భంలో కలుస్తుందన్నారు..సీపీఐ రాష్ట్ర కార్య దర్శి,మాజీ ఎమ్మెల్యే కెరామకృష్ణ మాట్లాడుతూ కొల్లేరును ప్రక్షాళనచేయాలని,సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఖచ్చితంగాపాటించాలని,అందుకోసం పోరాటం చేస్తామన్నారు.ప్రకృతి విపత్తువల్ల ప్రజలు,రైతులు ఇబ్బందులు పడుతున్నారని, కొల్లేరును ఆక్రమణతొలగించాలని, బుడమేరు, కొల్లేరు, ఉప్పుటేరులనుప్రక్షాళన చేయాలన్నారు. తాజాగా సంభవించిన భారీ వర్షాలు.. వరదల వల్ల ఏలూరు, పశ్చిమగోదావరి,ఎన్టీఆర్,కృష్ణా,గుంటూరు,పల్నాడు, బాపట్ల జిల్లాలు పూర్తిస్థాయిలో అతాలకుతలం అయ్యాయన్నారు .బుడమేరు ఆక్రమణల వల్ల విజయవాడ నష్టపోయిందని, కొల్లేరు ఆక్రమణల వల్ల వేలాది ఎకరాల్లో పంట,ఆక్వా కల్చర్ దెబ్బతిందన్నారు.ఈ క్రమంలో కొల్లేరు,బుడమేరులను కాపాడాని,జీఓ నెం.120లో 1999లో 77,136 ఎకరాలు ఉన్నదని చెప్పారో దానిని కొల్లేరు అభయారణ్యంగా ప్రకటించి కాపాడాలన్నారు.ప్రస్తుతం నెలకొన్న సమస్యలను ఢిల్లీ వెళ్లి కేంద్రానికి వివరిస్తామని, అలాగే, ఐక్యరాజ్య సమితికి కూడా ఆక్రమణలపై పిర్యాదు చేస్తామనిరామకృష్ణ పేర్కొన్నారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ కొల్లేరు ప్రపంచ వ్యాప్త గుర్తింపు కలిగిన ఓ అద్భుతమైన మంచినీటి సరస్సు అని,అది వందలాది పక్షులకు నిలయమని, అయితే,నేడు ఆక్రమణల కారణంగా కుంచించుకుపోతోందన్నారు. కొల్లేరును 5వ కాంటూరు వరకు కాపాడాలని,అలా చేయడం వల్ల కొల్లేరు పక్షులఆవాసాలకుకేంద్రంగాఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య,జాతీయ కార్యవర్గ సభ్యురాలు, ఏలూరు జిల్లా ఇన్చార్జ్ అక్కినేని వనజ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్,సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు, రైతు సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి రాయంకుల లక్ష్మణరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంతాకృష్ణ,సిపిఐరాష్ట్రకార్యవర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబా, కారం దారయ్య, మైసాక్షి వెంకటాచారి, జేవీరమణరాజు, కంచర్ల గురవయ్య, ఉప్పులూరి హేమ శంకర్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వరకాశ్యామల, మన్నవ యామిని,రైతు సంఘం రాష్ట్ర నాయకత్వం, ఏలూరు జిల్లా,కృష్ణ,ఎన్టీఆర్ జిల్లాల నాయకత్వం నాయకులు, డ్రెయినేజీ,ఇంజనీరింగ్ అధికారులు ముంపు ప్రాంతాల్లో పర్యటించారు.

ప్రధాని మోడీ పుట్టినరోజు మెగా వైద్య శిబిరం

ప్రారంభించిన గారపాటి సీతారామాంజనేయ చౌదరి

కలిదిండి, మేజర్న్యూస్: ప్రధాని నరేంద్ర మోదీ 74వ జన్మదినం సందర్భంగా కలిదిండి మండల బిజెపి ఆధ్వర్యంలో కలిదిండి గ్రామంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని మంగళవారం బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామంజనేయ చౌదరి ప్రారంభించారు. వివిధ గ్రామాల నుంచి వైద్య శిబిరానికి వచ్చిన వారిని విజయవాడ స్వర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ జీవిత విశేషాలు తెలిపే ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ప్రధాని పుట్టినరోజు అయిన సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు సేవా పక్షోత్సవాలను దేశవ్యాప్తంగా బిజెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, మోడీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకు వెళ్తోంది అని గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు, బిజెపి మండల అధ్యక్షులు నంబూరి విజయ నరసింహారాజు,బిజెపి నాయకులు చిట్టూరి రవీంద్ర , పన్నస బుజ్జి ,జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు కీర్తి వెంకట రాంప్రసాద్,జనసేన నాయకులు నల్లగోపు చలపతి తదితరులు పాల్గొన్నారు.

దూర దృష్టితో కూడిన నాయకుడు ప్రధాని మోడీ

ఎమ్మెల్యే బాలరాజు
బుట్టాయిగూడెం, మేజర్న్యూస్: ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్న ప్రపంచ నాయకుడు నిస్వార్థ ప్రజా సేవకుడు ప్రధాని నరేంద్ర మోదీ అని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 74వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుట్టాయిగూడెంలో మంగళవారం మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజుపాల్గొని మెడికల్ క్యాంపు ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ ఆయన దూర దృష్టితో కూడిన నాయకత్వంలో దేశం శాంతి శ్రేయస్సు తో ప్రపంచ కేంద్రంగా ఉద్భవించిందని తెలియజేశారు.దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా ముందుకు నడిపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధిలో ప్రపంచ దేశాలు మన దేశాన్ని ఆదర్శంగా తీసుకుంటున్నయని తెలిపారు. ఈ సమావేశంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ కారాటం సాయి కరాటం రెడ్డి బాబు బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మల కిషోర్, బిజెపి జిల్లా కార్యదర్శి మాలతీ ,బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్, పోలవరం బిజెపి ఇంచార్జ్ కొండేపాటి రామకృష్ణ, మండల అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు, అడపా నాగరాజు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

ప్రధాని జన్మదిన సందర్భంగా రొట్టెలు పంపిణీ

నర్సాపురం రూరల్,మేజర్న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ మేకల సతీష్ ఆధ్వర్యంలో మండలంలోని కొత్త నవరస పురం యానాదుల కాలనీలో రొట్టెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమ మెరుగు మువ్వల దిలీప్, చిట్టి నీడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చింతమనేని చొరవతో
ఇద్దరు చిన్నారులకు న్యాయం

ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యం ఇచ్చిన రూ.10 లక్షలు అందచేత

పెదవేగి,మేజర్న్యూస్: ఓ వైద్యుడి నిర్లక్ష్యంతో ప్రశ్నార్థకంగా మారిన ఇద్దరు చిన్నారుల భవిష్యత్తుకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చొరవతో భరోసా ఏర్పడింది.పెదవేగి మండలం వేగివాడ గ్రామానికి చెందిన చలమాల నాగరాజు కూలిపనులు చేస్తూ జీవిస్తుంటారు. సుమారు 3ఏళ్ళ క్రితంఅతని12 సంవత్సరాల కుమారుడు జగదీష్ ప్రమాదంలో గాయపడగా ఏలూరులోని ప్రభ ఆర్థోపెడిక్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించారు.

అలాగే సూర్యారావు పేట గ్రామానికి చెందిన వ్యవసాయ కూలి మాగంటి వెంకటేశ్వర రావు 14 సంవత్సరాల కుమారుడు పూర్ణ బైక్ ప్రమాదంలో గాయపడగా అతనికి కూడా గతంలో ఇదే ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిర్వహించారు. అయితే వైద్యం వికటించి బాలురు ఇద్దరూ కూడా ఎన్నో ఇబ్బందులకు గురయ్యారు. బాలల భవిషత్తు సైతం ప్రశ్నార్థకంగా మారింది.

ఆసుపత్రి యాజమాన్యాన్ని తల్లిదండ్రులు ఎన్ని సార్లు సంప్రదించిన నిర్లక్ష్యంగా బదులిచ్చారు.ఈ నేపథ్యంలో ఇటీవల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ను బాధితుల కుటుంబ సభ్యులు కలిసి తమ దీన స్థితిని విన్నవించారు.

బాధితుల కన్నీటి బాధను అర్థం చేసుకున్న ఎమ్మెల్యే, చింతమనేని ప్రభాకర్ పలుమార్లు జిల్లా కలెక్టర్ కు బాలుర సమస్యను తెలియచేస్తూ ఫిర్యాదు చేశారు.దీంతో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నేరుగా రంగంలోకి దిగటంతో ఎట్టకేలకు ఆసుపత్రి యాజమాన్యం బాధితులకు న్యాయం చేయటానికి ముందుకు వచ్చింది. బాధిత చిన్నారులకు నష్టపరిహారంగా చెరొక రూ.5లక్షల రూపాయలను అందచేస్తూ మొత్తం రూ.10లక్షల రూపాయలను బాధితుల తల్లిదండ్రులకు అందచేశారు. అలాగే బాలలకు జరిగే మెరుగైన చికిత్స నిమిత్తం కూడా వారికి చెరొక 1లక్ష రూపాయలు ఇస్తామని ఆసుపత్రి యాజమాన్యం హామీ ఇచ్చారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "ఏదైనా పొరపాటు జరిగినప్పుడు మానవత్వంతో బాధితులకు అండగా నిలబడడం ప్రాథమిక కర్తవ్యం అని, చిన్నారుల శస్త్ర చికిత్స వికటించిన నేపథ్యంలో ఆసుపత్రి యాజమాన్యం స్పందించి ముందుకు వచ్చి బాధితులకు అండగా నిలబడడం అభినందనీయం అని అన్నారు. బాలలకు ఎన్టీయార్ వైద్య సేవ ద్వారా మెరుగైన శస్త్ర చికిత్స అందించేలా అన్ని చర్యలు చేపడుతున్నామని, నష్టపరిహారాన్ని సైతం బాలల పేరు మీద డిపాజిట్ చేసి వారి భవిష్యత్తుకు అండగా నిలిచేలా చేస్తామని తెలిపారు. సమాజంలో వైద్య వృత్తికి ఎంతో గౌరవం ఉందని, ప్రాణాలు పోసే వైద్యులకు తాము ఎల్లప్పుడూ సమున్నత గౌరవం ఇచ్చి, అండగా ఉంటామని, అలాగే ఎదైన పొరపాటు వంటివి జరిగినప్పుడు ఆసుపత్రి యాజమాన్యం మానవత్వంతో స్పందించి ఇటువంటి పేద వర్గాలకు చెందిన బాధితులకు అండగా నిలవాలని సూచించారు.

బాలలకు న్యాయం జరిగేలా చేయటంలో సహకరించిన అధికారులకు, నాయకులకు, ప్రత్యేకించి ఆసుపత్రి యాజమాన్యానికి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అభినందనలు తెలిపారు.ఆసుపత్రి యాజమాన్యం అందించిన పది లక్షల రూపాయల నష్టపరిహారం సొమ్మును ఎమ్మెల్యే చేతుల మీదుగా బాధితులకు అందచేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంటా పెదవేగి మండల పార్టీ అధ్యక్షులు బొప్పన సుధాకర్, క్లస్టర్ ఇంచార్జీ కొనకళ్ళ శివమణి గౌడ్, తాతా సత్యనారాయణ, సైదు సత్యనారాయణ,పలువురు కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి
ఎమ్మెల్యే నాయకర్

నర్సాపురం,మేజర్న్యూస్ : పట్టణం ,మండలంలోని సీతారామపురం సౌత్ పంచాయితీలో నిర్వహించిన,స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నాయకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నర్సాపురం పట్టణం, సీతారామపురం జెడ్పిహెచ్ స్కూల్ ఆవరణలో నిర్వహించిన మానవాహారంలో పాల్గొని, సీతారామపురం సౌత్ గ్రామంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పర్యావరణ మును కాపాడాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అన్నారు. కాలుష్యం వల్లపర్యావరణం దెబ్బతింటుందని, కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.జాతి పిత మహాత్మా గాంధీ జన్మదినం సందర్భంగా, దేశ ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశ పెట్టిన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం, ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 1వ తేదీ వరకు నిర్వహించ బడుతుందని తెలిపారు.

ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అపరిశుభ్ర వాతావరణం వలన ఏర్పడే వ్యాధులను అరికట్టాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే నాయకర్ పిలుపునిచ్చారు. ఇటీవల వచ్చిన వరదల లో పారిశుధ్య కార్మికుల సేవలను కొనియాడారు. దేశ ప్రగతిని దృష్టిలో ఉంచుకుని, ప్రధాని నరేంద్రమోడీఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు అన్నారు.

నియోజకవర్గం బిజెపి కన్వీనర్ మేకల సతీష్, మున్సిపల్ చైర్మన్ బర్రే శ్రీ వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, ఎంపీపీ మైలాబత్తుల సోని, జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, ఆకన చంద్రశేఖర్, వలవల నాని, బందేల రవీంద్ర, గంట కృష్ణ,తోట అరుణ, బొమ్మిడి సూర్యకుమారి, కొప్పాడి కృష్ణవేణి, పొన్నాల నాగబాబు, కాగితపు వెంకటేశ్వరరావు, ఇంటి మురళి,పోలిశెట్టి సాంబ, గ్రంధి నాని,గణేష్ణ శ్రీరామ్, వట్టిప్రోలు సతీష్, కూనపరెడ్డి ఏసు, కొప్పాడ కనకరాజు మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, ప్రజారోగ్య సిబ్బంది నియోజవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

పరిసరాలు పరి శుభ్రంగా ఉంచాలి.. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

ఇన్చార్జి ఆర్డీఓ బిఎస్ఎన్ రెడ్డి

తాడేపల్లిగూడెం, మేజర్న్యూస్: తాడేపల్లిగూడెం నియోజకవర్గ పరిసర ప్రాంతాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలని లేనియెడల అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని కాబట్టి పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలని ఇంచార్జ్ ఆర్డీవో బిఎస్ఎన్ రెడ్డి పిలుపునిచ్చారు. బిఎస్ఎన్ రెడ్డి పిలుపుమేరకు తాడేపల్లిగూడెం పురపాలక సంఘం నుంచి తాలూకా ఆఫీస్ సెంటర్ స్వచ్ఛతా హి సేవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాలూకా ఆఫీస్ సెంటర్లో మానవహారం నిర్వహించి నిర్వహించారు. స్వచ్ఛతాహి సేవ ర్యాలీ ర్యాలీలో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ ఈతకోట తాతాజీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ పురపాలక సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

జీలుగుమిల్లి,మేజర్ న్యూస్: స్వచ్ఛత-హి-సేవ,స్వభావ స్వచ్ఛత - సంస్కార స్వచ్ఛత కార్యక్రమంపైన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు, గ్రామస్తులకు మంగళవారం అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కోర్సా పోచమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛత-హి-సేవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, సర్పంచ్ చిర్రి జగదంబ, విద్యాశాఖ అధికారి.కె. శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్, మాజీ ఉపసర్పంచ్ కొప్పుల సత్యనారాయణ, కుమ్మర టోనీ, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, టౌన్ అధ్యక్షులు కోలా మధు, పలు శాఖల అధికారులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల సమస్యలపరిష్కారానికి కృషి

ఎంఎల్ఏ బడేటి

ఏలూరు,మేజర్న్యూస్: ఈ విశ్వాన్ని సృష్టించి విశ్వంలోనిమానవాళితో సహా సకలజీవరాసులకు దేవతలకు ప్రాణశక్తి నొసగినది విశ్వకర్మ భగవానుడని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం ఉపసభాపతి తుమ్మోజురామ లక్ష్మణా చార్యులు పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణ (చంటి) మాట్లాడుతూ సృజనాత్మకత నైపుణ్యంకలిగిన విశ్వబ్రాహ్మణులకు అండగాఉంటూవారు ఎదొర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాననిహామి ఇచ్చారు. మంగళవారం స్థానిక వైఎంహెచ్ఏ హాలులో విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవాలు శ్రీవిశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు. ఉదయం పుణ్యదంపతులచేయజ్ఞ మహోత్సవం విశ్వకర్మ ధ్వజారోహణం పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ విశ్వబ్రాహ్మణ నూతన కార్యవర్గాన్ని సంఘ గౌరవ అధ్యక్షులు వేముల దుర్గాప్రసాద్ పరిచయంచేశారు.

ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభాకార్యక్రమానికి సంఘ అధ్యక్షులు సింహాద్రి భృంగాచార్యులు అధ్యక్షత వహించగా సభాసంధానకర్తగా విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా కార్యదర్శి అప్పలభక్తుల శివకేశవరావు (శివశ్రీ)వ్యవహరించారు. విరాట్ విశ్వకర్మ -విశ్వసృష్టి సమాజంలో విశ్వబ్రాహ్మణుల ప్రధాన్యత అనే అంశాలపై ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం రూపొందించిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా శివశ్రీ వివరించారు. విశ్వబ్రాహ్మణులకు ఆలయపాలకవర్గాలలో ప్రభుత్వం స్థానం కల్పించాలని శాసనసభ్యులను కోరారు. శ్రీవిశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సింహాద్రి భృంగాచార్యులు మాట్లాడుతూ ఏలూరులో 20వేలమందివిశ్వబ్రాహ్మణులున్నారని వీరిఅవసరాలకొరకు కమ్యూనిటీ హాలు కొరకు స్థలాన్ని కేటాయించాలని,అలాగే స్థానిక కామాక్షి విశ్వ బ్రాహ్మణ ధర్మసత్రవకు విశ్వబ్రాహ్మణుల ప్రాతినిధ్యంతో పాలకవర్గం నియమించాలని కోరారు..విశ్వకర్మపతాకాన్ని విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ లక్కోజు గోపి ఆవిష్కరించగా సంఘప్రధానకార్యదర్శిమానేపల్లి నాగేశ్వరరావు స్వాగతంపలికారు. కార్యక్రమంలో ఆత్మీయ అతిధులుగా ,సంఘం లీగల్ ఎడ్వయిజర్ సున్నంబ్రహ్మం,గొల్లపల్లి కామేశ్వరరావు శిద్ధాంతి,యలబాక కృష్ణ,కార్పెంటర్స్ అసోసియేషన్అధ్యక్షుడు పొట్నూరి శివరావు,గౌరవ అధ్యక్షులు కర్రి సత్యన్నారాయణ, సంఘం కోశాధికారి నాగమల్లి దుర్గాసురేష్, ఉపాధ్యక్షులు దాసోహం వెంకటేశ్వర చార్యులు దాస్ రోజు వీరాచారి రాపాక వెంకట సన్యాసిరావు వీర్నివైణతేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం పురవీధులలో విశ్వకర్మభగవానుని మంగళవాయిద్యాలతో విచిత్ర వేష ధారణతో ఊరేగింపు జరిపారు.

గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఎమ్మెల్యే నాయకర్ సమీక్ష

నర్సాపురంరూరల్, మేజర్న్యూస్ : స్థానికఎం.డి.ఒ ఆఫీస్ నందు నర్సాపురం నియోజకవర్గ గృహనిర్మాణ శాఖ అధికారులతో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మంగళ వారంసమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో సొంత స్థలాలలో ఇల్లు నిర్మించుకునే వారికి అధికారులు సహకరించాలని, నిర్మాణాలు తొందరగా పూర్తయ్యేలాచర్యలుచేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో జెడ్పి టీసీ బొక్క రాధాకృష్ణ, ఎంపీడీవో బి. వీరభద్రరావు, నర్సాపురం అర్బన్ ఏ.ఇ.నరేష్, రూరల్ ఎ.ఇ.ఎం. రవీంద్ర డి.ఇ.పి. వెంకటేశ్వరరావు, మొగల్తూరు ఏ.ఇ.టి ఫణీంద్ర, వర్క్ ఇన్స్పెక్టర్లు, కౌన్సిలర్లు బొమ్మిడి సూర్యకుమారి,తోట అరుణ, కొప్పాడ కృష్ణవేణి, సచివాలయం సిబ్బంది,జనసేన పార్టీ నాయకులు బందెల రవీంద్ర,వలవలనాని,పోలిశెట్టి సాంబ,వాతాడికనకరాజు,బళ్ళ హనుమంతు,గంటాకృష్ణ, బొమ్మిడి కృష్ణమూర్తి, వట్టిప్రోలు సతీష్, రామవరపు శ్రీరామ్ నియోజవర్గ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను చాటిన ఈఎం హై స్కూల్ విద్యార్థులు

కలిదిండి,మేజర్న్యూస్: శ్రీకాకుళంలో నిర్వహించబడిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ సిలబంఛాంపియన్షిప్ 2024-25లో కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు సెకండ్ రన్నర్పుగా నిలిచారు. స్టేట్లో సుమారు 9 జిల్లాల నుంచి విద్యార్థిని విద్యార్థులు పోటీ పడగా కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులకు సెకండ్ రన్నర్పుగా రావడంగర్వించదగిన విషయమని స్కూల్ కరెస్పాండెంట్ సానా వెంకటరామారావు, మీనా సరస్వతి,ప్రిన్సిపల్ కే.జే. పాండురంగారావు అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు కరుసాంలో నైపుణ్యాన్ని నేర్పించిన కోచ్ ఏమధు బాబుని అభినందించారు .ఈ సందర్భంగా కైకలూరు శాసన సభ్యులు కామినేని శ్రీనివాసరావు, మరియు కూటమి నాయకులు కలిదిండి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కార్యక్రమంలో పాల్గొని, కర్ర సామలు తమ ప్రతిభను ఘనపరిచిన విద్యార్థులకు షీల్డ్ మేమంటూ మరియు ఐదువేల రూపాయల క్యాష్ ప్రైజ్ ను గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు అందించారు. అనంతరం కామినేని శ్రీనివాసును సత్కరించారు. ఈసందర్భంగా కామినేని మాట్లాడుతూ ఇంగ్లీష్ మీడియం విద్యార్థిని విద్యార్థులుఇలా ఎన్నోరంగాలలోతమ ప్రతిభను ఘన పరుచుక అత్యధికమెట్లు అధిరోహించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

వైయస్ పాలెంలో స్వచ్ఛత హే సేవ కార్యక్రమాలు

నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ : మండలంలోని యర్రం శెట్టి వారి పాలెం సచివాలయం నందు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మానవహారం, ప్రతిజ్ఞ,స్వచ్ఛ అవగాహన నిర్వహించారు. సర్పంచ్ యర్రంశెట్టి నాగముత్యమాంబ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సానిటేషన్ డ్రైవ్ ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడం, ఆరోగ్యం, పరిసరాలు,పరిశుభ్రత తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఏఎంసివైస్ చైర్మన్ ఎర్రంశెట్టి బాబులు,హెడ్ మాస్టర్ కొలపర్తిశ్రీనివాస్,సుబ్బారావు, సచివాలయం సిబ్బంది,సెక్రటరీ కెరఘురాంతదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నిలుపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

పెదవేగి,మేజర్న్యూస్: నులిపురుగులు పిల్లల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని, తద్వారా వారు అనారోగ్యం పాలవుతారని పెదవేగి గ్రామ సర్పంచ్తాత శ్రీరామమూర్తి తెలిపారు. మంగళ వారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరిం చుకొని పెదవేగి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగులను నివారించకపోతే పిల్లలు అనేక రకాల వ్యాధులకు గురవుతారని ప్రతి ఆరు నెలలకు ఒకసారి నులిపురుగుల మాత్రలను పిల్లలకు తప్పనిసరిగా ఇవ్వాలని ఆయన సూచిం చారు. ఈకార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రసాద్, ఏఎన్ఎం మౌనిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజయవంతంగా నులిపురుగుల నివారణ కార్యక్రమం

భీమడోలు,మేజర్న్యూస్: భీమడోలు మండలంలో జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించినట్లు గుండుగొలను,పూళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల విస్తరణాధికారులు ఇందిరా, మల్లేశ్వరి, కిషోర్ తెలిపారు. మండలంలో గల రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఒకటి నుంచి 19 సంవత్సరాల మధ్య వయష్కులైన 14,794 మంది ఉండగా వారిలో 97.4% పిల్లలకు నులిపురుగు నిర్మూలనకు సహకరించే ఆల్బెండోజోల్ బిళ్ళలను అందజేశామని వారు తెలిపారు. గుండుగొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 97.8% పిల్లలకు ఆల్బం డోజోల్ బిళ్ళలు అందజేశామన్నారు. ఇదేవిధంగా పూళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల 23 పాఠశాలలు, 33 అంగన్వాడీ కేంద్రాల్లో 3916 మంది పిల్లలు ఉండగా వారిలో 96.9% పిల్లలకు ఆల్బెండొజోల్ బిల్లలు అందజేశామని ఆరోగ్య విస్తరణాధికారి కిషోర్ తెలిపారు. మిగిలిన వారికి ఈనెల 25వ తేదీన నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో బిళ్ళలను అందజేయమన్నామన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థం బిళ్ళలు వేసే కార్యక్రమానికి ఆరోగ్య కేంద్రాల సిబ్బంది తమ వంతు సహకారాన్ని అందజేసినట్లు ఆరోగ్య విస్తరణ అధికారులు తెలిపారు.

దేశం నేత నాయుడుకు గణేష్ ఉత్సవ కమిటీ ఆహ్వానం

నరసాపురం,మేజర్న్యూస్ : కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొవ్వలి యతిరాజ రామ్మోహన్నాయుడును ఆయన స్వగృహంలో మండలంలోని సీతారామపురం నల్లిపేటకు చెందిన సిద్ధి వినాయక యూత్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపారు. బుధవారం జరిగే గణేష్ ఉత్సవాలు ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని కోరారు.

మీడియాపై బెదిరింపులకు జర్నలిస్టులు నిరసన

ఆర్డీవో కార్యాలయం ఎదుట నినాదాలతో ఆందోళన

తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్: తాడేపల్లిగూడెం పట్టణం ఆర్డీవో కార్యాలయం ఎదుట జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎపీయూడబ్ల్యూజే నాయకులు, సభ్యులు ఆందోళన నిర్వహించారు. రిషి అనే వ్యక్తి రచ్చ మీడియా డైరెక్టర్ ను బెదిరింపులుపై ఆర్డీవో, సీఐకు ఫిర్యాదులు చేసారు. కోర్టు అనుమతితో కేసు నమోదు చేస్తామని సీఐ సుబ్రమణ్యం హామీ ఇచ్చారు. బెదిరింపులకు దిగిన రిషిపై చర్యలు తీసుకోకుంటే ఉద్యమిస్తామని ఏపీయూడబ్ల్యూజే, ప్రెస్ క్లబ్ నేతలు వెల్లడించారు. నిన్న రాత్రి రచ్చ మీడియా మేనేజింగ్ డైరెక్టర్పై ఫోన్లో తాను తాడేపల్లిగూడెం విజయ ఆసుపత్రి వైద్యుడు రాజ్ పాల్ కుమారుడినని,విజయ ఆసుపత్రి తనదేనని చెప్పాడు. రచ్చ మీడియాపరోక్షంగాఇస్తున్నవార్తలు, జరుగుతున్న అన్యాయాలు తనహాస్పటల్ గురించే అంటూ ఒప్పుకున్నాడు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, రచ్చ మీడియా డైరెక్టర్ రంగ సురేష్ ఇచ్చిన ఫిర్యాదుపై స్పందించారు. నిందితుడిపై సరైనచర్యలులేనినేపథ్యంలో తాడేపల్లిగూడెం ప్రెస్క్లబ్, జిల్లా ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఉద్యమించేందుకు తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని ఏపీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి గజపతి ప్రసాద్ వెల్లడించారు. అర్ధరాత్రి జర్నలిస్టులను ఫోన్లో బెదిరింపులకు పాల్పడ్డ రిషిపైతక్షణ చర్యలు తీసుకోవాలని తాడేపల్లిగూడెం ఏరియా ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు చిక్కాల రామకృష్ణ డిమాండ్ చేశారు. జర్నలిస్టుల భద్రతకు ముంబై, ఛత్తీస్ ఘడ్ తరహాలో ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తమ్మిశెట్టి రంగ సురేష్ తెలియజేసారు. ఈ ఆందోళనలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గొలిమే బుజ్జిబాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి సరికొండ రవికుమార్ రాజు, ఉపాధ్యక్షులు చింతకాయల దొరబాబు, సహాయకార్యదర్శి కొత్తపల్లి గోపీచంద్, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు సుందరనీడి లక్ష్మయ్య, గారపాటి ప్రసాద్, బాసంశెట్టి బాలబాలాజీ, మాజీ కార్యదర్శి మైలవరపు రవికిరణ్, సభ్యులు ఖాదర్ మొహిద్దీన్, బూర్గుల భాను శ్రీనివాస్, దేవ శివ, పాలడుగు సత్యనారాయణ (సతీష్), వానపల్లి పుండరీకాక్షుడు, తోట ధరణి, పెనుగొండ శ్రీనివాస్, ఆకుల రాంప్రసాద్, శీలి మహేష్, శీలి నరేష్, శీలి రాజు, గంటా శివ, చిట్రోజు కృష్ణ, గంట శ్రీను, ఆకుల రమేష్, అయితం ప్రసాద్, జీఎం రాజు, నాగేశ్వరరావు, ఆలంపురం ప్రసాద్, చందు, ఆలీ, కమల్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని గ్రామాల్లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు

హాజరైన ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు

భీమడోలు,మేజర్న్యూస్ : మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛత హీ సేవ-2024 కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. గుండుగొలను నిర్వహించిన కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు హాజరయ్యారు. వీరితో పాటు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి సుబ్బారావు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి మురళి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు సర్పంచ్ కె.లక్ష్మి అధ్యక్షత వహించారు. తర్వాత కొనసాగిన కార్యక్రమంలో భాగంగా ప్రజలతో స్వచ్ఛత హీ సేవ ప్రతిజ్ఞ చేయించారు. ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి ముప్పు అనే అంశంపై ర్యాలీ కార్యక్రమాన్ని విద్యార్థుల భాగస్వామ్యంతో చేపట్టారు. శాసనసభ్యులు కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. వాటి పరిరక్షణ దత్తత ఇచ్చారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని శాసనసభ్యులు సందర్శించారు. జిల్లా పరిషత్ కార్య నిర్వహణ అధికారి సుబ్బారావు చెత్త నుండి సంపద తయారీ కేంద్రం పనితీరు గురించి శాసనసభ్యులకు వివరించారు. గ్రామాన్ని ఆరోగ్యకరమైన గ్రామంగా తీర్చి దిద్దటంలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను గ్రామపంచాయతీ తరఫున సత్కరించారు అక్కడే కొనసాగుతున్నమెడికల్ క్యాంపు తీరును పరిశీలించారు. ఇదేవిధంగా పొలసానిపల్లి,భీమడోలు గ్రామపంచాయతీలలో కొనసాగిన కార్యక్రమానికి సర్పంచులు రహీమా బేగం హసీనా, సునీత మాన్సింగ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు నిర్ణీత కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో చేపట్టారు. కార్యక్రమంలో ఆయా గ్రామపంచాయతీలో కార్యదర్శులు రామకృష్ణ, సూర్య పాల్గొన్నారు. వీరితోపాటు పలువురు మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

విశ్వకర్మకు నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్



ఏలూరు,మేజర్న్యూస్: విరాట్ విశ్వకర్మను ప్రపంచంలోనే మొట్టమొదటి వాస్తు శిల్పిగా భావిస్తారని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డిలు విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణవ్యవస్థలో కుల వృత్తులు ఎంతో కీలకమైనవన్నారు. సంప్రదాయ కళా వైపుణ్యాలను కలిగిన వారికి ప్రయోజనం కలిగించే విధంగా ముఖ్యంగా బంగారు పనివారు, కమ్మరి పనివారు, నేతన్నలు, తాపీ పనివారు, కుమ్మరి పనివారు ఇలా వివిధ నైపుణ్యాలు కలిగిన కుటుంబాల వారికి విశ్వకర్మ యోజన ద్వారా ప్రభుత్వం సాధికారిత కల్పించేందుకుకృషిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా అటువంటి కుటుంబాలకు,కళాకారులకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయావృత్తులు నిర్వహిస్తున్న వారి సమస్యలను కలెక్టర్ ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. విశ్వకర్మ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న విశ్వబ్రాహ్మణ ప్రముఖులు పొట్నూరి శివరాం, ఎలబాక కృష్ణ, కేళ్ల దుర్గాప్రసాద్, కె.వి. బ్రహ్మం, తదితరులు మాట్లాడుతూ పంచవృత్తులు నిర్వహించే వారికి సరైన పనులులేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, తమ రంగంలోవున్న వారికి ప్రత్యేక క్లస్టర్ ను ఏర్పాటు చేయాలని కోరారు. వృత్తినైపుణ్యాన్ని పెంపొందించేందుకు స్కిల్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని కోరారు. విశ్వకర్మ జయంతిని పబ్లిక్ హాలీడేగా ప్రకటించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. విశ్వబ్రహ్మణులు అపర కర్మలు నిర్వహించకునేందుకు ఏలూరు నగరంలో కొంత స్థలం కేటాయించాలని వారు కోరారు. కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఏలూరు ఆర్డిఓ ఎన్ఎస్ కె ఖాజావలి, బి.సి. కార్పోరేషన్ ఇడి ఎన్. పుష్పలత, జిల్లా బి.సి. సంక్షేమాధికారి ఆర్.వి. నాగరాణి, ఎపిఐఐసి జోనల్ మేనేజరు కె. బాబ్జి, ఎపిఎంఐపి పిడి రవికుమార్, సెట్ వెల్ సిఇఓ ప్రభాకర్, డిసిహెచ్ ఎస్ డా. పాల్ సతీష్, జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి ఎన్ఎస్ కృపావరం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.భాస్కర్, సర్వేశాఖ ఎడి పి. లక్ష్మణరావు, కలెక్టరేట్ ఎవో నాంచారయ్య,పలువురు విశ్వ బ్రాహ్మణ ప్రముఖులు పొట్నూరి శివరాం, ఎలబాక కృష్ణ, కేళ్ల దుర్గాప్రసాద్, కె.వి. బ్రహ్మం, పాల్గొన్నారు.

ఇచ్చిన హామీని వారంలో నెరవేర్చిన మంత్రి పార్థసారథి

బాలికల వసతి గృహంలో స్వంత నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్, గోడ నిర్మాణం

నూజివీడు,మేజర్న్యూస్: రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తాను ఇచ్చిన హామీని వారం రోజుల్లో నెరవేర్చారు. మంత్రి పార్థసారథి గత వారం తన పర్యటనలో భాగంగా నూజివీడు పట్టణంలోని మడుపల్లి తాతయ్య కళాశాల బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలు కారణంగా వసతి గృహంలో మినరల్వాటర్ప్లాంట్, ప్రహరీ గోడ పాడైందని అధ్యాపకులు, విద్యార్థినులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన మంత్రి సదరు సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వెంటనే తన స్వంత నిధులతో మినరల్ ప్లాంట్ ను, కళాశాలకు ప్రహరీ గోడ నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి చేశారు. మంగళవారం మినరల్ వాటర్ ప్లాంట్ ను కళాశాల అధ్యాపకులు ప్రారంభించి, విద్యార్థినీలకు విద్యార్థినులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించారు. తమ సమస్యలకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి, వారం రోజులు కాకుండానే పరిష్కరించిన మంత్రి పార్థసారథికి మడుపల్లి తాతయ్య కళాశాల బాలికల వసతిగృహ విద్యార్థినులు, అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు.

విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: విశ్వబ్రాహ్మణుల సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో ఆళ్ళర్ సదనము నందు శ్రీ విశ్వకర్మ యజ్ఞ 6వ వార్షిక వసంతోత్సవం మంగళవారం ఉదయం నిర్వహించిన విశ్వకర్మ జయంతి వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆయన విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మద్దిపాటిని విశ్వబ్రాహ్మణుల కమిటీ సభ్యులు ఘనంగా దృశ్యాలు కపి సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 500 మంది అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6 గంటలకు ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై శ్రీ మద్విరాట విశ్వకర్మ భగవానుని ఉంచి గ్రామం పురవీధులలో గ్రామోత్సవాన్ని మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో రామాయణం కేశవాచారి, కొక్కండ శ్రీనివాసరావు, ర్యాలీ వెంకట్రావు, ఆలంపల్లి వీరాచార్యులు, భగీరథ సత్యనారాయణ,వేమవరపు శేషాచార్యులు, మండలంలోని విశ్వబ్రాహ్మణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

పెదవేగి,మేజర్న్యూస్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పెదవేగి గ్రామ సర్పంచ్ తాత శ్రీరామమూర్తి పేర్కొన్నారు. మంగళవారం పెదవేగి మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛతహి సేవా కార్యక్రమంలో భాగంగా ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ నెల ఒకటవ తేదీ వరకు ప్రతిరోజు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, దీనిలో భాగంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛతహి సేవా కార్యక్రమంలో భాగంగా మానవహారంగా ఏర్పడి చెత్త వేయకు పాపం చేయకు, పచ్చదనం పరిశుభ్రం ప్రగతికి సోపానం అనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాంటిస్సోరి కాలేజిలో నేత్ర సమస్యలపై అవగాహన

పాలకొల్లు, మేజర్‌న్యూస్: మాంటిస్సోరి జూనియర్ కాలేజ్ లో ఇంటర్మీడియేట్ విద్యార్థులకు నేత్ర సమస్యలపై అవగాహన కల్పించే ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు జాతీయ ,అంతర్జాతీయ స్థాయిలో ప్రసిద్ధి చెందిన నేత్ర నిపుణుడు , వరల్డ్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ వెంకట రమణ హాజరయ్యారు.డాక్టర్ వెంకట రమణ విద్యార్థులకు నేత్ర సంబంధిత సమస్యలతో కూడిన విషయాలు, వాటి నివారణ విధానాలు, ముఖ్యంగా విద్యార్థులు చాలా సమయం కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్లు వంటి పరికరాలతో గడిపే సందర్భాల్లో వారు పాటించాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.కళాశాల డైరెక్టర్ కే వి కృష్ణ వర్మ డాక్టర్ వెంకట రమణను సత్కరించారు.ప్రిన్సిపాల్ ఎస్ పి ఎస్ ప్రకాష్, ఇంచార్జ్ ఎ కీర్తన, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బొమ్మిడి గ్రామంలో ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

పెంటపాడు,మేజర్‌న్యూస్: పెంటపాడు మండలం బొమ్మిడి గ్రామంలోని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు దుర్గారావు ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ పేరున గుడిలో అర్చన చేయించడం జరిగింది

బొమ్మిడి గ్రామ సర్పంచ్ భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అడపా శోభారాణి మాట్లాడుతూ ఈనెల 17వ తారీకు మోడీ జన్మదిన రోజు నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు సేవా పక్షోత్సవాలు పేరుతో రక్తదాన కార్యక్రమాలు, మొక్కలు నాటే కార్యక్రమాలు, స్వచ్ఛ కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు 15 రోజులు జరుగుతాయని చెప్పారు.అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు బిస్కెట్లు చాక్లెట్లు పంచిపెట్టారు. గ్రామ సర్పంచ్ మద్దాల రాధా కుమారి, జనసేన నాయకులు మద్దాల ఉమా టిడిపి నాయకులు మారిశెట్టి ప్రసాద్, బిజెపి నాయకులు కాకిలేటి వెంకటేశ్వరరావు, పరిమి సత్యనారాయణ, బిజెపి జనసేన టిడిపి నాయకులు మహిళలు పాల్గొన్నారు.

ఇసుక రవాణ వాహనాలు ఆన్‌లైన్ ద్వారా తక్షణమే రిజిష్టర్ చేసుకోవాలి

గ్రామ,వార్డ్ సచివాలయాలు, వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకోవచ్చు

ఏలూరు,మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక రవాణా చేసే వాహనాలను ఆన్ లైన్ ద్వారా బుధవారం సాయంత్రం నాటికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఇసుక ఆన్లైన్ దరఖాస్తు విధానంపై సమన్వయ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరలో ఉచిత ఇసుక విధానంలో కొత్త మార్గదర్శకాల మేరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు, పంపిణీ విధానం ఉంటుందన్నారు. ప్రజలు ఉచిత ఇసుక కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుం దన్నారు. పూర్తి పారదర్శకత, జవాబుదారీ తనంతో ఉచిత ఇసుక పంపిణీ జరుగుతుం దన్నారు. ఇందులో భాగంగా ఆన్ లైన్ ద్వారా లారీ యాజమాన్యాలు తమ వాహనాలను రిజిష్టర్ చేసుకోవాలన్నారు.జిల్లాలో ఇసుక రవాణా కోసం వాహనాల రిజిస్ట్రేషన్ కూడా బుధవారం సాయంత్రం నాటికి పూర్తిచేయాలని ఆదేశిం చారు. జిల్లాలో ఎక్కడా అక్రమ ఇసుక రవాణాకు తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవా లన్నారు. ఉచిత ఇసుక పంపిణీ విధానం అమల్లో దరఖాస్తుదరుడు ఆన్లైన్‌ద్వారాదరఖాస్తు చేసుకోవలసిన ఉంటుందన్నారు. గ్రామ/వార్డ్ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని లేదా వ్యక్తిగతంగా కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. . జిల్లాలో ఉచిత ఇసుక విధానం పై ఇప్పటికే ఎంపిడిఓ లకు శిక్షణ అందించడం జరిగిందని, వారి ద్వారా గ్రామ/వార్డ్ సచివాలయ, ఇతర శాఖల సిబ్బందికి నూతన విధానంపై శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, ఆర్డీఓ ఎన్. ఎస్.కె.ఖాజావలి,మైనింగ్ డిడి రవికుమార్, ఉప రవాణా కమీషనరు ఎస్. శాంతకుమారి, కాలుష్యనియంత్రణ మండలి ఇఇ వెంకటేశ్వరరావు, ఆర్టిఓ శ్రీహరి, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన ప్రారంభం

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తిలకించిన
కేంద్ర మంత్రి,జిల్లా కలెక్టర్,అధికారులు

భీమవరం, మేజర్ న్యూస్: పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసేందుకు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకాన్ని దేశ ప్రధాని గౌరవ నరేంద్రమోదీ మంగళవారం ప్రారంభించారు.పట్టణ ప్రాంత పేదలకోసం పిఎంఏవై అర్బన్, గ్రామీణ ప్రాంతాలకోసం పిఎంఏవై గ్రామీణ్ పథకాలను ప్రవేశపెట్టారు. లబ్దిదారులకు ఇళ్లు పంపిణీ చేశారు. ఒడిషా రాష్ట్రంలో అత్యంత వేడుకగా జరిగిన ఈ కార్యక్రమాన్ని జిల్లాలో ప్రత్యక్ష ప్రసారం చేశారు.ఈ కార్యక్రమంలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయం మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ జె.ఉదయ భాస్కరరావు, హౌసింగ్ ఇన్చార్జి పిడి పిచ్చయ్య, మెప్మా, జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు నార్ని తాతాజీ, బిజెపి నాయకులు కోమటి రవికుమార్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు

పాలకొల్లు, మేజర్ న్యూస్:ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 74వ పుట్టినరోజు సందర్భంగా భారతీయ జనతా పార్టీ పాలకొల్లు పట్టణ శాఖ అధ్యక్షులు జక్కంపూడి కుమార్ ఆధ్వర్యంలో శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మశ్రీ ఫణి శర్మ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనం అందించారు ,తరువాత కూటమి సభ్యులతో భారతీయ జనతా పార్టీ పాలకొల్లు పట్టణ శాఖ కార్యాలయం నందు ప్రత్యేకంగా చేయించిన కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సందర్భంగా జక్కంపూడి కుమార్ మాట్లాడుతూ ముందుగా ప్రధాని నరేంద్ర మోదీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపి నరేంద్ర మోడీ నాయకత్వం, వ్యక్తిత్వం, శ్రమ దేశాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లిందన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి శివయ్య, గుడాల ఈశ్వర్ బాబు ' కె.వి కృష్ణ వర్మ ,కొల్లి కొండా ప్రసాద్ ,గవర పవన్ నాయుడు ,వేరుకొండ దుర్గాప్రసాద్ ,మల్లవోలు సురేష్ ,పెచ్చెట్టి శేఖర్ ,బొక్క నరసింహమూర్తి ,నందబాబు ,బంగారు బుజ్జి ,ఫణి శర్మ ,బాబు మరియు జనసేన నాయకులు బోనం చిన్నబాబు సురేంద్ర తుల రామలింగేశ్వర రావు తదితర బిజెపి ,జనసేన ,తెలుగుదేశం నాయకులు అభిమానులు భారీగా వేడుకలలో పాల్గొని ప్రధాని నరేంద్ర మోడీకి శుభాకాంక్షలు తెలుపుతూ వారి శ్రేయస్సు కోసం ఆకాంక్షించారు.

పాఠశాలల్లో జాతీయ నూలి పురుగుల నిర్మూలన దినోత్సవం

ఆగిరిపల్లి,మేజర్ న్యూస్: మండల కేంద్రమైనఆగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని పాఠశాలల్లో మంగళవారం జాతీయ నూలి పురుగుల నిర్మూలన దినోత్సవంను వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు నూలి పురుగులు, నివారణకు మాత్ర లను వైద్య సిబ్బంది అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జాస్తి జగన్మోహన్ మరియు యంపిహెచ్ఇఓ రత్నబాబు, వైద్య సిబ్బంది, ప్రధానోపాధ్యాయురా లు పి. పుష్పలత,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో స్వచ్ఛత -హీ సేవ,స్వచ్ భారత్,స్వచ్ఛ ఆంధ్ర

అగిరిపల్లి,మేజర్‌న్యూస్:మండలం పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ శివారులో మంగళవారం స్వచ్ఛత –హీ సేవ,స్వచ్ భారత్,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంను ఘనంగా నిర్ణయంచారు. స్వచ్ఛత –హీ సేవ,స్వచ్ భారత్,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం భాగంగా ర్యాలీ ,ప్రతిజ్ఞ మరియు మానవహారంను అగిరిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీఓ అబ్దుల్ సలాం ,డాక్టర్స్, ఈవోపిఆర్డి శేఖర్, సర్పంచ్ చవటపల్లి లక్ష్మి,ప్రిన్సిపాల్ యోహాన్,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నుత్రిపురుగులను నులిమేద్దాం...

పాలకొల్లు, మేజర్ న్యూస్:జివిఎస్‌వి ఆర్ఎం మున్సిపల్ ప్రాథమిక పాఠశాల నందు జాతీయ నులి పురుగుల దినోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఏఎన్ఎం రాజ్యలక్ష్మి విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలు కడుపులో నులిపురుగులు ఉన్నట్ల యితే రక్తహీనత వల్ల నీరసంగా ఉంటారని, శారీరక మానసిక ఎదుగుదలలో లోపాలు కలిగి ఉంటారని. మలమూత్రాలు ముగి ంచుకుని వచ్చేటప్పుడు సబ్బుతో శుభ్రంగా చేతులు కడుక్కోవాలినీ, పిల్లలకు మాత్రలు ఇచ్చేటప్పుడు చేతితో ఇవ్వకుండా చెంచా నీ ఉపయోగించాలని. తప్పనిసరిగా మాత్రమే వేసిన విద్యార్థులకు రెండు టిక్కులు ఉంచాలి, ఉపాధ్యాయులు అటెండెన్స్ రిజిస్టర్ లో నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాయపూడి భవానీప్రసాద్. భవాని దుర్గ. ఆశా వర్కర్లు జానకి. సునీత తదితరులు పాల్గొన్నారు

ప్రొఫెసర్ నాగసుధారాణికి పి.హెచ్.డి ప్రధానం: చైర్మన్ వెంకట్రావు

ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:మండల పరిధి గోపాలపురం సమీపంలో ఉన్న ఎన్.ఆర్.ఐ. ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మెకానికల్ విభాగం లో అసోసియేట్ ప్రొఫెసర్గా సేవలందిస్తున్న నాగసుధారాణి బెహరా కు ఆంధ్రా యూనివర్సిటీ, విశాఖపట్నం వారిచే పి.హెచ్.డి. డిగ్రీ ప్రధానం చేసినట్లు కళాశాల చైర్మన్ డా,రావి వెంకట్రావు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆంధ్రా యూనివ ర్సిటి, మెకానికల్ విభాగం, ఆచార్యులు డా,పుట్టి శ్రీనివాసరావు పర్యవేక్షణ లో ఎకో ఫ్రెండ్లీ వైబ్రేషన్ ఎనర్జి హర్వెస్టింగ్ యూజింగ్ టెలిస్కోపిక్ షాక్ అబ్జార్బర్ పిజో ఎలక్ట్రిక్ సర్క్యూట్ అను అంశంపై పరిశోధన గావించారని,తన పరిశోధనా కాలంలో నాగసుధారాణి బెహరా 4 పరిశోధనా పత్రాలను అంతర్జాతీయ జర్నల్స్ నందు ప్రచురించి న్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎన్.ఆర్.ఐ. కళాశాల చైర్మన్ డా, ఆర్. వెంట్రావు, ప్రిన్సిపాల్ డా, సి.నాగభాస్కర్, అకడమిక్ డైరెక్టర్ డా, జి.సాంబశివరావు, అడ్మిన్ డైరెక్టర్ డా,జి. రోసయ్య, మెకానికల్ విభాగాధిపతి డా,కె. ప్రసాదరావు, అధ్యాపక, అధ్యాపకే తరసిబ్బందిడా,నాగసుధారాణి బెహరాను అభినందించారు.

నూజివీడులో ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

నూజివీడు, మేజర్ న్యూస్ : పట్టణ బిజెపి అధ్యక్షులు బోను అప్పారావు ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను నూజివీడులో ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక చిన్నగాంధీ బొమ్మ సెంటర్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ కన్వీనర్ జి. ఆర్. కె.రంగారావు పాల్గొనీ కేక్ కట్ చేశారు. మిఠాయిలు పంచిపెట్టారు.తొలిత పట్టణ అధ్యక్షులు బోను అప్పారావు జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు నివాళులు అర్పించారు.అనంతరం కన్వీనర్ జి.ఆర్.కె.రంగారావు మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచదేశాలలోనే అగ్రగామిగా అభివృద్ధి చెందుతున్నదని కొనియాడారు. దేశ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తూనే పేద ప్రజల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తున్న ఘనత మోదీకే దక్కుతుందన్నారు. మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి ఆధ్వర్యంలో సమాజ సేవాకార్యక్ర మాలతో పక్షోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు.ఈ వేడు కల్లో బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శివరాజు వసుంధరా దేవి,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మల్లిపూడి రాజశేఖర్, మాటూ రి ప్రసాద్, జిల్లా కోశాదికారి మాటూరి రవికాంత్, జిల్లా కార్యదర్శి మాగం టి వాసు మాస్టారు,జిల్లా కార్యవర్గ సభ్యులు భావరాజు పుల్లారావు, అనమాల నాగేశ్వరరావు, యువమోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు దద్దనాల రవికిశోర్, మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకుడు షేక్ అలీషా,మాజీ కౌన్సిలర్ మిర్యాల ప్రసాద్,కంచర్ల కృష్ణ,పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శులు రెడ్డిమురళీ మోహనరావు, అంబటి మల్లేశ్వరరావు, ఆర్. ఎల్.వి.జ్యోతి,బట్టా సత్యనారాయణ,బిజెపినాయకులు టి.రాజేంద్ర ప్రసాద్, అచ్యుతరామయ్య, సీతారామయ్య, దూసనత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత పరిశుభ్రత కోసం అందరూ కృషి చేయాలి

ద్వారక తిరుమల,మేజర్న్యూస్: మెరుగైన సమాజం కోసం స్వచ్ఛత పరిశు భ్రత ఆహ్లాదకరమైన పరిసరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని భవిష్యత్ తరాల కోసం స్వచ్ఛమైన గాలిని అందించేందుకు ప్రతి ఒక్కరు ఒక మొక్కలను కుడా నాటాలని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జాయింట్ కమిషనర్, కార్యనిర్వాహణ అధికారి వేంద్ర త్రినాధరావు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రతిష్టాత్మక స్వచ్ఛత హి సేవ కార్యక్రమం తూర్పు వైపు గల జంట గోపురాలు వద్ద ఉచిత ప్రథమ చికిత్స కేంద్రం వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం ఉద యం ఆయన ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయ న మాట్లాడుతూ మెరుగైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత దేవాలయ ప్రాంగణాల పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొనా లని ఈ ఓ త్రినాధ్ కోరారు. శ్రీవారి భక్తుల కోసం ఆలయ ప్రాంగణం శేషాచల కొండ ఇతర దేవాలయ ప్రదేశాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలని ప్లాస్టిక్ నిషేధించాలని టొబాకో ఫ్రీ జోన్‌గా దేవాలయ మనం కలిసి కట్టుగా కాపాడుకోవాలని వాతావరణం ఎటువంటి కాల్షియం లేకుండా ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని ఈవో త్రినాధరావు ఆలయ సిబ్బంది అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉచిత ప్రథమ చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ ఆర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ దేవాలయ సిబ్బంది ఆరోగ్య భద్రత కోసం ఈనెల 17వతేది నుండి వచ్చే నెల రెండో తారీకు వరకు ప్రథమ చికిత్స కేంద్రంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తామని ప్రతి వ్యక్తికి ఇంజక్షన్ టిటి ఇవ్వటం జరుగుతుందని దేవాలయ సిబ్బందికి కామెర్లు రాకుండా హెపటైటిస్ బివాక్సినేషన్‌కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నామని వచ్చేనెల రెండో తారీకు ఉచిత మెడికల్ క్యాంపు హేపటైటిస్ బి వాక్సి నేషన్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ఈఈ భాస్కరరావు,ఏఈఓ లక్ష్మణస్వామి, నటరాజు, వాసు,డి ఈ యన్ వియస్ రాజుడిఈసూర్యనారాయణ,ఆలయసూపర్డెంట్లు రమణరాజు, రాజు,సుబ్రహ్మణ్యం,బగ్రీవ, కిషోర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్లులేని నిరుపేదల కోసం ప్రధాన మంత్రి అవాస్ యోజన

ప్రత్యక్ష ప్రసారంలో పాల్గొని,లబ్ధిదారులకు
ఇళ్ళ తాళాలు అందజేసిన జిల్లా కలెక్టర్

ఏలూరు,మేజర్‌న్యూస్ : ఇళ్లులేని నిరుపేదలకు ఇళ్లు నిర్మించుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు.ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ నుంచి పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకాన్ని భారత ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం ప్రారంభిం చారు.ఈ ప్రారంభ కార్యక్రమాన్ని స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి ప్రత్యక్ష ప్రసారం ద్వారా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ,జిల్లాలోని గృహనిర్మాణ శాఖ అధికారులు, లబ్దిదారులు పాల్గొని వీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా (2023-24) సంవత్సరానికి 6 నెలలు ముందు ఇళ్లు నిర్మాణం పూర్తి చేసిన ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం ద్వారా లబ్దిదారులైన ఏలూరు అర్బన్ కు చెందిన పిల్లబోయిన అనసూయ, తాడి కుమారి లకు కలెక్టర్ ఇంటి తాళాలు అందజేశారు. కార్యక్రమంలో హౌసింగ్ ఇన్ ఛార్జి పిడి ఎ. శ్రీనివాసరావు, టిడ్కో ఇఇ స్వామినాయుడు, హౌసింగ్ డిఇ జి. రామకృష్ణ, హౌసింగ్ మేనేజరు ఎండి షరీఫ్, జిల్లాలోని హౌసింగ్ ఇఇ లు,డిఇలు, ఎఇలు, హౌసింగ్ అసిస్టెంట్లు, లబ్దిదారులు పాల్గొన్నారు.

విశ్వకర్మ స్ఫూర్తితో విద్యార్థులను తీర్చిదిద్దాలి

భీమవరం,మేజర్‌న్యూస్: విశ్వకర్మ స్ఫూర్తితో విద్యార్థులను ఇన్నోవేటివ్ గా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు.స్థానిక జిల్లా కలెక్టరేట్ నందు దైవిక వాస్తుశిల్పి, విరాట్ విశ్వకర్మ జయంతి వేడుక ఘనంగా జరిగింది. జిల్లా బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా హాజరై, భగవాన్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భగవాన్ విశ్వకర్మ విశ్వసృష్టికర్త అని పేర్కొన్నారు. అత్యంత ప్రాధాన్యత ఉండబట్టే విశ్వకర్మ జయంతిని ప్రభుత్వ పండుగగా రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తోందని చెప్పారు. విశ్వకర్మ ముందు చూపుతో భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. విద్యార్థులందరిలో భవిష్యత్తు ఆలోచన చేసి పిల్లలను ఇన్నోవేటివ్ గా, సమస్యకు సమాధానంగా తీర్చిదిద్దాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ జె.ఉదయ భాస్కరరావు, జిల్లా విశ్వ బ్రామ్మిన్ సాధికార సమితి పార్లమెంట్ కన్వీనర్ లక్కోజు సత్తిబాబు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జివిఎస్ఎస్ కె.గణపతి రావు,జిల్లా వైద్య శాఖ అధికారి డి. మహేశ్వరరావు,బి సి సంక్షేమ శాఖ సహాయ అధికారి టి. వెంకటేశ్వరావు, వసతి గృహాల సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

దేశం నేత నాయుడుకు గణేష్ ఉత్సవ కమిటీ ఆహ్వానం

నరసాపురం,మేజర్‌న్యూస్ : కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొవ్వలి యతిరాజ రామ్మోహన్నా యుడును ఆయన స్వగృహంలో మండలంలోని సీతారామపురం నల్లిపేటకు చెందిన సిద్ధి వినాయక యూత్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపారు. బుధవారం జరిగే గణేష్ ఉత్సవాలు ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని కోరారు.

పిఆర్‌అండ్‌ఆర్‌డి శాఖ ప్రపంచ రికార్డు సృష్టించడం హర్షణీయం

డిపిఓ తూతిక శ్రీనివాస విశ్వనాథ్

ఏలూరు, మేజర్ న్యూస్:పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రపంచ రికార్డు సాధించడం హర్షణీయమని ఏలూరుజిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు,రాష్ట్ర వ్యాప్తంగా ఆగష్టు 23వ తేదీన ఒకే రోజు 13,326 గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించగా ఏలూరు జిల్లాలో పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి డైరెక్టర్ కృష్ణతేజ, జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశాలతో ఏలూరు జిల్లాలో 547 గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించడం జరిగిందని తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనులను పంచాయతీ అభివృద్ధి కోసం గుర్తించడం జరిగిందన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ఉపముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టి ఆచరణలోకి తీసుకురావడం చాలా గర్వంగా ఉంద ని డి పి ఓ విశ్వనాథ్ చెప్పారు. ఏలూరు జిల్లా పంచాయతీ రాజ్ శాఖ పారిశుధ్య నిర్మూలనలో ప్రపంచ స్థాయిలో ప్రథమ స్థానం లో నిలిచి రికార్డ్ సృష్టించి రాష్ట్ర ప్రభుత్వ ప్రశంసలు అందుకోవడం సంతోషంగా ఉందనిపేర్కొన్నారు.

కూటమి నాయకులు ఆధ్వర్యంలో గుండేటి వాగు మరమ్మతులు

కుక్కునూరు, మేజర్ న్యూస్:ఇటీవలే గోదావరి వరదలు సంభవించిన కారణంగా కుక్కునూరు నుండి దాచారం ప్రధాన రహదారి మధ్యలో గుండెటి వాగుపైన ఉన్న కాంక్రీటు అప్రోచు ఇరువైపులా రెండు సార్లు వచ్చిన భారీ వరదకు మట్టి కొట్టుకుపోయి భారీ గుంతలు ఏర్పడ్డాయి. రోడ్డు అంత సుమారు రెండు కిలోమీటర్లు మేర ఒండ్రు పోసినందున గత రెండు నెలలుగా ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని కూటమి నాయకులు తెలుసుకొని మంగళవారం నాడు దానిని తొలగించే కార్యక్రమం చేపట్టారు. వాగు గుండా వచ్చిన వాహనాలు, బాటసారులు, అందరికి చుట్టూ తిరిగి ఏడు కిలోమీటర్లు అదనంగా రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పట్టడంతో కూటమి నాయకులు జేసీబీలతో రోడ్డు శుభ్రం చేయడం ప్రారంభించారు.అనంతరం వాగు కి ఇరువైపుల కాంక్రిట్ పనులకు జనసేన మండల అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్ కొబ్బరికాయ కొట్టి సిమెంట్ పనులు ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ , టీడీపీ మండల ఉపాధ్యక్షుడు వెంకటరమణ, జనసేన ఉపాధ్యాక్షులు మంత్రి గోపాలకృష్ణ, మోదుంపురపు వెంకన్నబాబు బొల్లి కృష్ణ,దాచారం పంచాయితీ సర్పంచు రామకృష్ణ టీడీపీ కుకునూర్ మండల తెలుగు యువత అంగిరేకుల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.